హాస్యం హాస్యం

మహర్షి

"పేవర్లోని వార్త చదివిన శునకారావు ఆనందం వట్టలేక ఎగిరి గంతేసి రూంమేట్ బాగారావుని వాటేనుకుని ముద్దులతో ముంచెత్తి, గిరగిరా తిప్పి గభాల్న వదిలేశాడు. అతను అనుకోని నంఘటనకు బిత్తరపోయి తేరుకునేటప్పటికి గోడకు తగిలి దభీమని క్రింద వడ్డాడు.

శునకారావు గబగబా అద్దంముందు నిలబడి ముఖానికి పౌడరు అద్దుకుని స్టయిల్‌గా తల దువ్వుకుని మురిసిపోతున్నాడు. మీసాన్ని క్రిందకు పైకి తివ్వుకుని తెగ నంబర వడిపోతున్నాడు. అయిదు నిమిషాలలో వది రకాల హెయిర్ స్టైయిల్స్ మార్చి ఆనంద వడుతున్నాడు. అర్ధంకాని బాగారావు ముక్కుతూ, మూలుగుతూ లేచి "నిన్ను దయ్యమేమైనా వట్టిందా?" అనుమానంగా అడిగాడు.

"నీ తలకాయ. మడ్డి వెధవా! ఈ పేవరులోని వార్త చదువు" అంటూ పేవరు అందించాడు శునకారావు డైలాగ్ డెలివరి చేస్తున్నట్లు ఫోజు పెట్టి.

"మేము తీయబోతున్న భారీ సినిమాలో నటించుటకు అందమైన కళాకారులు కావలెను. అనుభవంతో వనిలేదు. వెంటనే నంప్రదించవలెను.

ఇట్లు

కథ. మాటలు, పాటలు, నంగీతం, ఎడిటింగ్, మేకప్, కెమెరా, నిర్మాత, దర్శకత్వం, స్క్రీన్‌ప్లే, హీరో సింగినాధం."

పైకి చదివాడు బాగారావు. "నేను ఆ సినిమాలో యాక్షన్ చేయబోతున్నాను." నంతోషంగా చెప్పాడు శునకారావు.

అందమైన కళాకారులు అంటే నీలాంటివాళ్ళు కాదని నా అనుమానం. ఒకసారి ఆలోచించుకుని, అద్దంలో ముఖం చూచుకో" నలహా యిచ్చాడు బాగారావు.

"నీ కళ్ళు కోతులు దోచుకుపోను. నీ ఏడువు నాశనంకానూ! నేను యాక్టర్ని అవుతానని నీకు కడుపుబ్బుగా వున్నదా? ఒకవ్వుడు చిరంజీవి కూడా నాలాగే వుండేవాడుట" అద్దంలో చూచుకుని ముచ్చటవడి పోయాడు శునకారావు.

"నమస్కారమండి. సింగినాధం గారు ఎవరండి" అడిగాడు శునకారావు.

"సింగినాధం కదూ! సింగినాధాన్ని వట్టుకుని సింగినాధం ఎవరని అడుగుతావేంటి?"

## సినిమాగోల

"అయితే మరొకసారి నమస్కారం" వంగి నమన్కరించాడు.

"నీకు గూని వుందా?" అనుమానంగా అడిగాడు సింగినాధం.

"లేదండి. వినయం ప్రదర్శిస్తున్నానంతే!" వళ్ళు బయటపెట్టి నవ్వాడు శునకారావు.

"సింగినాధం కదూ! నీ పేరేమిటి?"

"శునకారావు సార్!"

"వారెవ్వా, పేనుకు తగ్గపేరు."

"చిత్తం. చిత్తం" మరింత వినయం ప్రదర్శించాడు.

"సింగినాధం. ఇంతకు ఏం వనిమీద వచ్చావ్!"

"మీ సినిమాలో వేషం వేయాలని కోరికగా వుందండి. మీ పేవర్ ప్రకటన చదివి..."


"సింగినాధం కదూ! నీలాంటి వాడికి మా సినిమాలో ఏం పాత్రలు లేవు. నీకోనం ఏదైనా పాత్ర నృష్టించాల్సి వుంటుంది. అందుకు ఖర్చవుతుంది."

ఆ మాటకే శునకారావు ఆనంద వడిపోయాడు. ఆనందంతో తబ్బిబ్బుబ్బిపోయాడు.

"రేవు రా చూద్దాం. ఈ లోవల ఓ పాత్ర తయారుచేస్తాను" అన్నాడు సింగినాధం శునకారావు నంతోషం వట్టలేక గట్టిగా అరచి సింగినాధాన్ని చుట్టుకుపోయి గబగబా అందిన చోటల్లా ముద్దుల వర్షం కురిపించాడు.

"ఛీ..ఛీ...ఛీ... థూ...థూ... సింగినాధం ఎంత పేరు పెట్టుకుంటే మాత్రం అలా కుక్కలా నాకడం ఏం బాగాలేదు" కనురుకుని వంపించేశాడు.

శునకారావు కనిపించిన వారికందరికీ తను సినిమాలో వేషం వేస్తున్నట్లు వివరించి ఏ



పాత్ర వేస్తున్నాడో వూహించి మరి చెబుతున్నాడు. కొందరు నవ్వుకున్నారు. మరికొందరు విసుక్కున్నారు.

శునకారావు ఎట్టకేలకు, చిట్టచివరకు సినిమాలో ఓ పాత్రకు ఛాన్స్ కొట్టేశాడు. అది కూడా సింగినాధం బడ్జెట్ తక్కువైందని పదివేలు తీసుకుని మరీ ఛాన్స్ యిచ్చాడు.

వారం రోజులు ఆఫీసుకు సెలవుపెట్టి ఇంటి దగ్గిర రిహార్సల్స్ వేసుకుని మరో వారం సెలవుపెట్టి కష్టపడి చివరకు షూటింగ్ పూర్తి చేశాడు.

చిన్నప్పటినుండి అతను కన్న కలలు పండినాయి. తనో పెద్ద స్టార్‌నయినట్లు వూహించుకుంటున్నాడు. ఆఫీసులోని వారందరు చీమల్లాగా, దోమల్లాగా కనిపిస్తున్నారు.

శునకారావు ములగ చెట్టు ఎక్కించి రెండు వేలు ఖర్చు చేయించి ఓ పార్టీ లాగించేశారు ఆఫీస్ స్టాఫంతా.

పిక్చర్ తీయడం పూర్తయింది. సెన్సార్ కూడా పూర్తి చేసుకున్నది. పాపం మన శునకారావు ప్రివ్యూ చూడటానికి వీలు పడ లేదు. అందుకు తెగ టెన్షన్ ఫీలయ్యాడు. సినిమా విడుదల వరకు ఆగలేక రెండు మూడుసార్లు సింగినాధాన్ని కలిశాడు. అతను చిరునవ్వు నవ్వుతూ "నీవు చేసిన నటన అమోఘం. ఆడియన్స్ జయజయ ధ్వానాలు పలుకుతారు" అని చెప్పి మరీ పంపించాడు.

శునకారావు వీరలెవల్లో ఊహించుకుంటున్నాడు.

చిన్న చిన్న యాక్టర్లకు తను పోటీకాదు. వాళ్ళు తనకూ పోటీ ఏమిటీ? కానీ; రేపు చిరంజీవి తట్టుకోవడం కష్టమైన పని. చిరంజీవి ఇమేజ్ దెబ్బతినే ఉపాయం ఆలోచించాలి. రేపు తన సినిమా రిలీజ్ అయితే తన యాక్షన్ చూసి చిరంజీవి అభిమానులంతా తనకు జై కొడతారు. తన సినిమా విజయ పరంపరలో ఆంధ్రదేశం అంతా విజయఢంకా మ్రోగుతుంది. హిందీ ఫీల్డ్‌లో కెళితే అంతులేని డబ్బు వస్తుంది. తను చిరంజీవికంటే ఎక్కువ డిమాండ్ చేయాలి. చిరంజీవికి ఇరవై అయిదు మంది బాడీ గార్డులున్నారట. తనకు కనీసం ముప్పైమంది బాడీగార్డులయినా వుండాలి. తనను ఎంతో అందమైన అమ్మాయిలు



★హాలీవుడ్ దర్శకుడు స్పీల్ బర్గ్ చిత్రంలో నేను నటించకపోవడానికి కారణం అనారోగ్యంగా వున్న మా అమ్మగారిని వదిలి 15 నెలలు లాస్ ఏంజెల్స్‌లో వుండడం— అందరూ వేరే విధంగా భావిస్తున్నారు. —శ్రీదేవి

ముద్దులతో ముంచెత్తుతారు. తనకు ఓ స్వంత నిర్మాణ సంస్థను నిర్మించుకోవాలి. ఓ స్టుడియో నిర్మించి, అందులో అందమైన సెట్టింగులు నిర్మించాలి.

శునకారావు అందమైన ఊహాలోకంలో విహరిస్తుండగా రూమ్‌మేట్ బాగారావు వచ్చి కుదిపి ఈ లోకంలోనికి లాకొచ్చి "శునకం! నువ్వు నటించిన సినిమా రేపు శుక్రవారం విడుదల అవుతున్నదట" పేపరు అందించి దూరంగా జరిగాడు ఆనందంతో ఎగిరి గంతేసి గిరగిరా తిప్పి గోడకేసి కొడతాడేమోనని భయంతో

ఇక శునకారావు బట్టలు వేసుకోవడం మరచి రోడ్డుమీదకు పరుగెడుతుంటే బాగారావు వెంటబడి బరబరా ఈడ్చుకొచ్చి బట్టలేసి మరీ పంపాడు. కనిపించిన వారికి ఈ విషయం చెబుతుంటే పిచ్చివాడు అనుకుంటున్నారు.

అటు ఇటు చేరి ఓ పందమందిని పోగుచేసి మొదటిరోజు మొదటి ఆట సినిమా టికెట్లు సంపాదించాడు. అందరికీ ముందుగానే చెప్పాడు తను తెర మీద కనిపించి ల్లా చప్పట్లతో మారు మ్రోగిపోవాలని. అందరూ నవ్వుకుని సరే అన్నారు.

సినిమాకెళ్ళేముందు అందర్నీ తీసుకెళ్ళి హోటల్‌లో టిఫిన్స్ పెట్టించాడు. కిళ్ళీలు, సిగరెట్లు యిప్పించాడు.

సినిమా మొదలయింది. అయిదు నిమిషాలకు జనంలో విసుగు మొదలయింది. సినిమా అతుకులబొంతలా వున్నది. సంగీతం ఓటికుండ దరువులా వున్నది. కథ చెత్తగా వున్నది. డైరెక్షన్ వరెస్ట్. పాటలు కూనీరాగాలవలె వున్నాయి. మాటలు రోతగా, మేకప్ రంగుపోయిన చీరలా, చివరకు నిర్మాత చేతికి చిప్ప తప్పదు అనుకుంటున్నారు జనం. అంతలో విశ్రాంతి,

శునకారావు టెన్షన్ ఆగడం లేదు. వచ్చినవాళ్ళు మేము చూడలేము మొర్రో అని మొత్తుకున్నప్పటికీ వినక బయటకు తీసుకొచ్చి అందరికీ కూల్ డ్రింక్స్ యిప్పించాడు. మళ్ళ లోపలకెళ్ళి కూర్చున్నాడు. హాలులోని జనం సగం ఖాళీ అయిపోయారు.

నెత్తి నోరు బాదుకుంటున్నారు. గోల గోల చేస్తున్నారు జనం. సినిమా కథ ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. ఎందుకు తీశారో తెలియడం లేదు. డబ్బింగ్ మరీ ఘోరంగా వున్నది. వారి హాహాకారాల మధ్య రణగొణ ధ్వనుల మధ్య, వేడి వేడి నిట్టూర్పుల మధ్య సినిమా అయిపోయింది.

శునకారావు బావురుమని ఏడ్చాడు. జుట్టు పీక్కుని విల విలలాడాడు. అతని వూహాలన్ని తలక్రిందులయినందుకు కుమిలిపోయాడు. వచ్చిన వాళ్ళు శునకారావును ఓదార్చారు. పాపం శునకారావు నటించిన సీను ఒక్కటి అంటే ఒక్కటి కూడా సినిమాలో లేకపోవడం చాలా దురదృష్టకరం.

సినిమా హాలు బయట మళ్ళీ ఆటకు ఒక్కరులేరు.

శునకారావు వీరావేశంతో వీర విహారం చేస్తూ సింగినాధం ఇంటికెళ్ళాడు. పులిలా గాండ్రించాడు. నిప్పు తొక్కిన కోతిలా చిందులు వేశాడు.

"సింగినాధం కదూ! ఎందుకలా అరుస్తావ్! నీ పాత్ర సెన్సార్‌లో కట్ అయింది. సెన్సార్ బోర్డు మెంబర్లు నా సినిమా చూసి తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. ఈ సినిమా చూసిన జనం వాళ్ళను తిడుతున్నారు. అదీ కాక ఆ పాత్రలో నిన్ను చూసి జనం భయపడి చస్తారని ఆలోచించుకుని ఆ పాత్రను కాన్సిల్ చేస్తే సర్టిఫికెట్ యిస్తామన్నారు. ఇక నాకు సరే అనక తప్పింది కాదు" సావధానంగా వివరించి మరీ చెప్పాడు సింగినాధం. ●